పత్రికా ప్రకటన కాకినాడ, 02.11.2020

# వార్డు సచివాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కాకినాడ నగరంలో వార్డు సచివాలయాలను జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం రామారావుపేటలోని 39-బి, 40-ఎ, బి; 41-బి సచివాలయాలను సందర్శించారు. బయోమెట్రిక్ హాజరు అమలు తీరుతో పాటు బియ్యంకార్డు, వివిధ రకాల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ సేవలు తదితరాలకు సంబంధించి సచివాలయానికి వచ్చిన దరఖాస్తులు, పరిష్కరిస్తున్న తీరు, పెండింగ్ దరఖాస్తులను నిశితంగా పరిశీలించారు. 40-బి సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న సమయంలో అక్కడికి కులధ్రువీకరణపత్రం కోసం వచ్చిన వ్యక్తితో కలెక్టర్ మాట్లాడారు. ఎప్పుడు దరఖాస్తు చేశారు? గడువులోగా కులధ్రువీకరణపత్రం అందిందా? తదితర విషయాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్దేశ కాలపరిమితి (సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్-ఎస్ఎల్ఏ) ప్రకారం ప్రజలకు సేవలు అందించాల్సిందేనని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సర్వీసులు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వలంటీర్లతో మాట్లాడి.. సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19పై సచివాలయ స్థాయిలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.

(సమాచార శాఖచే జారీ)